Title Ref. No. 1368574

NARAYANA SPECIALITY HOSPITAL

# వైద్య నారాయణం



ఆరోగ్య సమాచార స్రవంతి / చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర / సంపుటి : 10 / సంచిక : 1 / ఆగష్టు - 2022 / అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి / వెల : అమూల్యం

## ఉదరకోశ క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు భరోసా



డా॥ వి. ద్వారకానాథ్ రెడ్డి
సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్
సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజి విభాగం

**ఉదరకోశ క్యాన్సర్‌ని ప్రాథమిక దశలోనే గుర్తించండి ఇలా...**

క్యాన్సర్‌ని మొదటి, రెండవ దశలలో గుర్తిస్తే సంపూర్ణంగా క్యాన్సర్‌ను నయం చేయగలిగిన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. కానీ ఇటీవలి కాలంలో రోగులు చివరి దశలో రావడం వలన మెరుగైన వైద్యసేవలు అందించినప్పటికీ ఆశించిన ఫలితం రావడంలేదు.

–డా॥ వి. ద్వారకానాథ్ రెడ్డి

**సమాచారమందిస్తూ... సందేహాలు తీరుస్తూ...**
**మీతో సాగుతున్న మా ప్రయాణానికి నేటికి 10 ఏళ్ళు**

అన్ని రకముల వ్యాధులు మరియు శస్త్రచికిత్సల గురించి విలువైన సమాచారాన్ని గత 9 సంవత్సరములుగా... నగర, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా అందుబాటులో ఉంచి పాఠకులను చైతన్యపరుస్తున్న...

**వైద్య నారాయణం మాసపత్రిక అందరి ప్రోత్సాహంతో 10వ వసంతంలోకి అడుగు పెడుతున్నామని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము.**

- అసోసియేట్ ఎడిటర్

క్యాన్సర్ అంటే భయంతో బెదరొద్దు. భరోసాగా బ్రతకవచ్చు. గత 12 సంవత్సరాల క్రితమే నారాయణ హాస్పిటల్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజి విభాగంలో ఈ ఉదరకోశ క్యాన్సర్‌కు శస్త్రచికిత్సలు ప్రారంభమయ్యాయి. అనేక మంది క్యాన్సర్ రోగులకు శస్త్రచికిత్సలు చేసి భారతదేశంలోనే అతికొద్ది "హై వాల్యూమ్" సెంటర్స్‌లలో ఒకటిగా నారాయణ హాస్పిటల్ నిలిచింది. అనుభవజ్ఞులైన సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్‌లు అందుకు అనువైన అధునాతన ఆపరేషన్ థియేటర్లు, అత్యవసర చికిత్సా విభాగం మరియు నిష్ణాతులైన నర్సింగ్ సిబ్బంది సహకారంతో అత్యంత విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నాం. ఈ ఉదరకోశ శస్త్రచికిత్సలలో సుమారుగా అన్ని వ్యాధులు డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం పరిధిలోకి వస్తాయి. ఉదర సంబంధిత లివర్, పాంక్రియాస్ తదితర అన్ని రకముల క్యాన్సర్లకు శస్త్రచికిత్సలు చేయగలిగిన నిపుణులతో కూడిన వైద్య బృందం నారాయణ హాస్పిటల్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజి విభాగంలో అందుబాటులో ఉంది.

బలోపేతమైన వైద్య నిపుణుల సహకారంతో గత 12 సం॥లుగా అనేక మంది ఉదరకోశ క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు నమ్మకమైన వైద్య సేవలు అందిస్తుందన్నాం. ఉదరకోశ క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు అపోహలు వీడి, శస్త్రచికిత్సల ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని ఆశిస్తున్నాను.

ఉదరకోశ క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు శస్త్రచికిత్సలు చేయించుకుంటే పరిస్థితి మరింత విషమిస్తుందని, తద్వారా ఆరోగ్యం త్వరగా దెబ్బతింటుందని ఎక్కువ మంది శస్త్రచికిత్సలు వాయిదా వేస్తుంటారు. ఈ వ్యాధిగ్రస్తులకు మరీ ముఖ్యంగా నెల్లూరు, పరిసర ప్రాంతవాసులకు అవగాహన బాగా తక్కువ ఉందని, అటువంటి వారికి అవగాహన పెంచడమే కాకుండా వారందరి భయాందోళనలను పారద్రోలేందుకోసం శస్త్రచికిత్సలు చేయించుకున్న వారు తమతమ అభిప్రాయాలను ఒక ప్రత్యేక సదస్సు ద్వారా పంచుకున్నారు.

గత 10 సం॥ల కంటే ప్రస్తుతం సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజి విభాగంలో శస్త్రచికిత్సలు చేయించుకుంటున్న వారిలో 10% పైగా క్యాన్సర్ వ్యాధిగ్రస్తులే. గతంకీ ఇప్పటికీ క్యాన్సర్ వ్యాధిపట్ల ఇటు వైద్యరంగంలో గానీ అటు రోగులకు గానీ కొంత అవగాహన పెరిగిందనే చెప్పాలి. ఇది మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉంది.

క్యాన్సర్‌ని మొదటి, రెండవ దశలలో గుర్తిస్తే సంపూర్ణంగా క్యాన్సర్‌ను నయం చేయగలిగిన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. కానీ ఇటీవలి కాలంలో రోగులు చివరి దశలో రావడం వలన మెరుగైన వైద్యసేవలు అందించినప్పటికీ ఆశించిన ఫలితం రావడంలేదు.

ఉదరకోశ క్యాన్సర్‌ని ప్రాథమిక దశలోనే గుర్తించండి ఇలా.....

కొత్తగా షుగర్ వ్యాధి వచ్చిన వారు, ఆకలి సరిగా లేకపోయినా, కడుపు నొప్పి, ప్రయత్నించకుండానే బరువు తగ్గిపోతున్నా ఇలాంటి లక్షణాలు కనిపించిన వెంటనే సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్‌ను సంప్రదిస్తే క్యాన్సర్‌ను మొదటి దశలోనే నయం చేసుకోవచ్చు.

## క్యాన్సర్ వ్యాధి శస్త్రచికిత్సలు చేయించుకుని ఆరోగ్యవంతులైన వారు తమ తమ అనుభవాలను పంచుకున్నారు.

నాపేరు డి.జయలక్ష్మీ (44), మాది ఆకుతోట, నాకు కొంచెం అనారోగ్యంగా ఉండడంతో నారాయణ హాస్పిటల్‌లోని గైనకాలజి విభాగంలో సంప్రదించాను వారు నాకు పరీక్షలు చేసి కడుపులో గడ్డ ఉందని, సర్జికల్‌గ్యాస్ట్రో ఎంట్రాలజి విభాగానికి పంపారు. అక్కడ డా॥ ద్వారకానాథ్ సార్ నాకు పరీక్షలు చేసి, కడుపులోని క్యాన్సర్ గడ్డ గురించి తెలిపారు. నేను మా కుటుంబ సభ్యులం దుఖంలో మునిగిపోయాం. కానీ డాక్టరు గారు నేను ఉన్నాను మీకు ఏమీ కాదు, మీరు భయపడకండి అని మాకు ధైర్యం చెప్పి, డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో మాకు ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా ఆపరేషన్ చేసి గడ్డను తొలగించారు, క్యాన్సర్ నుండి విముక్తి కలిగించారు. మాకు ఎటువంటి సందేహాలు వచ్చినా విసుక్కోకుండా మాకు ఓపికగా సమాధానం చెప్పారు. హాస్పిటల్ సిబ్బంది, నర్సులు చాలా బాగా చూసుకున్నారు. డిశ్చార్జి అయిన తరువాత కూడా నా ఆరోగ్యం గురించి ఫోన్ చేసి అడగడం నాకు ఎంతో సంతృప్తినిచ్చింది. డా॥ ద్వారకానాథ్‌రెడ్డి గారికి, నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి నా కృతజ్ఞతలు.

**–డి. జయలక్ష్మీ, ఆకుతోట, 9701011562**

నాపేరు కె. రాజేంద్ర(25), మాది చిల్లకూరు మండలం ఏరూరు గ్రామం, నేను వృత్తిరీత్యా ఆటో నడుపుతాను. అకస్మాత్తుగా నాకు తీవ్రమైన కడుపునొప్పి రావడంతో నెల్లూరు లోని చాలా హాస్పిటల్స్‌లో చూపించాను. కానీ నొప్పి తగ్గలేదు. తెలిసిన వారు నారాయణ హాస్పిటల్‌కు వెళ్లమని చెప్పడంతో నారాయణ హాస్పిటల్‌లోని సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజి విభాగంలోని డా॥ ద్వారకానాథ్ రెడ్డి గారిని సంప్రదించాను. సార్ నాకు అవసరమైన పరీక్షలు చేసి కడుపులో క్యాన్సర్ గడ్డ ఉందని చెప్పారు. నేను చాలా భయపడ్డాను, కానీ డాక్టరుగారు నాకు చాలా ధైర్యం చెప్పారు. ఆపరేషన్ చేయాలని చెప్పారు. అందుకు మేము అంగీకరించడంతో డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో ఉచితంగా, మాకు ఎటువంటి ఖర్చు లేకుండా ఆపరేషన్ చేశారు. క్యాన్సర్ బారినుండి నన్ను కాపాడారు. డాక్టర్ ద్వారకానాథ్ రెడ్డి గారికి, నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి నేను జీవితాంతం ఋణపడి ఉంటాను.

**–కె. రాజేంద్ర, ఏరూరు, 7799110059**



నాపేరు ఆర్. రవికుమార్(45)మాది నెల్లూరు, నేను ప్రైవేటు ఉద్యోగిని, నాకు రక్తం చాలా తక్కువగా ఉండి, కడుపులో క్యాన్సర్ గడ్డ ఉండడంతో అనేక ఇబ్బందులతో, ప్రాణాపాయ పరిస్థితిలో నారాయణ హాస్పిటల్‌లోని సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డా॥ ద్వారకానాథ్ గారిని సంప్రదించాను. ఆయన నాకు ఆపరేషన్ చేసి గడ్డను పూర్తిగా తొలగించి, నాకు పునర్జన్మను ప్రసాదించారు. ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే, ఆయన మాకు దైవ సమానులు, ఆయన నన్ను ఒక పేషంట్‌లా కాకుండా సొంత మనిషిలా చూసుకున్నారు. అలాగే నారాయణ హాస్పిటల్ లోని ఇతర సిబ్బంది, నర్సులు నాకు ఎంతో ఆప్యాయంగా సేవలందించారు వారందరికీ మరియు డా॥ వైస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో నాకు ఒక్క రూపాయి కూడా ఖర్చులేకుండా చికిత్స అందించిన నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి జీవితాంతం ఋణపడిఉంటాను.

**–ఆర్. రవి కుమార్, నెల్లూరు, 9885444856**

2వ పేజీలో... ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు
3వ పేజీలో... షుగర్ వ్యాధిపై తొందరపాటు వద్దు
4వ పేజీలో... స్థూలకాయం భారం స్పందన
5వ పేజీలో... ప్రశ్నా - సమాధానం కిడ్నీలో రాళ్ళు
6వ పేజీలో... సంక్షిప్త సమాచారం

# ఘనంగా 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నారాయణ వైద్య విద్యాసంస్థలలో 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నారాయణ వైద్య కళాశాల డీన్ డా॥ ఎస్.పి రావ్ గారు పాల్గొన్నారు. వందేమాతరం ప్రార్ధనా గీతంతో కార్యక్రమం ప్రారంభమైంది. ముఖ్య అతిధిగా విచ్చేసిన డా॥ ఎస్.పి రావ్ గారు జాతీయ జండాను ఎగురవేసి జాతీయ గీతాలాపన చేశారు. డా॥ ఎస్.పి రావ్ వర్ధమాన విద్యార్ధులకు దేశ నిర్మాణానికి ఎలా సహకరించాలి అనే అంశం పై ప్రేరణాత్మక ప్రసంగం చేశారు.

NSS యూనిట్ నిర్వహించిన 'దేశ భక్తి మరియు వర్ధమాన వైద్య నిపుణుల ఆవశ్యకత" అనే వ్యాస రచన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

తల్లిపాల ప్రాముఖ్యతను మరియు తల్లిపాల విశిష్టత గూర్చి ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగష్టు మొదటి వారంలో తల్లిపాల వారోత్సవాలను జరుపుకుంటారు. ఈ సంవత్సరం తల్లిపాల వారోత్సవాల థీమ్ "స్టెప్ అప్ ఫర్ బ్రెస్ట్ ఫీడింగ్, ఎడ్యుకేట్ అండ్ సపోర్ట్"




ఈ సందర్భంగా పిడియాట్రిక్స్ విభాగంలోని వైద్యులు, నర్సులతోపాటు తల్లులకు, ప్రసవానంతర తల్లులకు అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. తల్లి మరియు బిడ్డల మధ్య అందమైన బంధాన్ని నిర్ధారించడానికి తల్లిపాల ప్రాముఖ్యత గురించి వారం మొత్తం అవగాహన సెషన్‌లు నిర్వహించబడ్డాయి.

వారం ముగింపు సందర్భంగా నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ బి. హరిప్రసాద్ రెడ్డి గారు, ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డా॥ జ్యోతి గారు మరియు ఇతర ప్రముఖుల సమక్షంలో వైభవోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడియాట్రిక్స్ విభాగంలోని అధ్యాపకులు మరియు పోస్ట్‌గ్రాడ్యుయేట్లు, నర్సింగ్ సిబ్బంది మరియు ప్రసవానంతర తల్లులు పాల్గొన్నారు. తల్లిపాల యొక్క ప్రాముఖ్యత గురించి ప్రముఖులు గొప్ప ప్రసంగాలతో వారి స్వంత భాషలో హాయ్-టీతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# విశిష్ట సేవలు అందించిన ప్రముఖ న్యూరోసర్జన్ డా॥ ఎన్.ఎ సాయి కిరణ్‌కు సన్మానం




డా॥ సాయికిరణ్ AIIMS (ఢిల్లీ) నుంచి M.Ch. న్యూరోసర్జరీ చేసి, 9 సంవత్సరాలు శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ నందు పనిచేసి, నారాయణ మెడికల్ కాలేజి హాస్పిటల్ లో 2016లో చేరినారు. గత 6 సంవత్సరాల నుంచి నారాయణ హాస్పిటల్ నందు ఎన్యూరిజం క్లిప్పింగ్, ఎండోస్కోపిక్ స్కల్ బేస్ సర్జరీలు, అవేక్ క్రేనియాటమీస్, Transoral Odontoidectomy వంటి క్లిష్టమైన మెదడు, వెన్నుపూసకు (న్యూరోసర్జరీ) సంబంధించిన శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. గత 6 సంవత్సరములలో 2000 కు పైగా శస్త్రచికిత్సలు ఆరోగ్యశ్రీ పథకం క్రింద నిర్వహించారు. గత సంవత్సరం నెల్లూరు జిల్లాలో అత్యధిక (మొత్తం న్యూరోసర్జరీలు -456, అతి క్లిష్టమైన న్యూరోసర్జరీలు-40) మెదడు, వెన్నుపూసకు సంబంధించిన శస్త్రచికిత్సలు ఆరోగ్యశ్రీ పథకం క్రింద నిర్వహించినందుకు వారి విశిష్ట సేవలను గుర్తించి, నెల్లూరు జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు గారు స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ప్రశంసాపత్రంతో సత్కరించారు.

# వృక్షో రక్షతి రక్షితః... మొక్క నాటుదాం... పచ్చదనానికి సహకరిద్దాం...







నారాయణ మెడికల్ కళాశాల లోని NSS యూనిట్ మరియు 93.5 రెడ్ ఎఫ్.ఎమ్ సంయుక్త ఆధ్వర్యంలో చెట్ల పంపిణీ మరియు మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 600 మొక్కలను నారాయణ వైద్య విద్యాసంస్థల ప్రాంగణంలో నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో NAHE రిజిస్ట్రార్ డా॥ ఎస్. విజయ్‌కుమార్ గారు, మెడికల్ సూపరింటెండెంట్ డా॥ బి. హరిప్రసాద్ రెడ్డి గారు, అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రిన్సిపాల్ డా॥ ఎ. చంద్రశేఖర్ గారు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డా॥ వై.వి ప్రభాకర్ గారు, అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ కె. జితేంద్ర గారు, బి. కోటేశ్వర రావు గారు మరియు AGM భాస్కర్ రెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణలో సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజి ఉచిత సేవలు



నారాయణ హాస్పిటల్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజి విభాగంలో ఉచిత వైద్య సేవలను 25-08-2022 నుండి 30-09-2022 వరకు అందిస్తున్నట్లు నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరిటెండెంట్ డా॥ బి. హరిప్రసాద్ రెడ్డి గారు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డా॥ బి. హరిప్రసాద్ రెడ్డి గారు మాట్లాడుతూ గత ఒకటిన్నర దశాబ్ధకాలంగా నారాయణ హాస్పిటల్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజి విభాగంలో ఎన్నో వేల మందికి ఉదరకోశ క్యాన్సరు, ఉదరకోశ శస్త్రచికిత్సలను విజయవంతంగా చేసి దక్షిణ భారతదేశంలోనే ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుని, అంతర్జాతీయ ప్రమాణాలతో మరీ ముఖ్యంగా చిన్నగాటు శస్త్రచికిత్సలలో ప్రత్యేకతను సంతరించుకుంది నారాయణ హాస్పిటల్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజి విభాగం.

ప్రస్తుత ఆధునిక జీవనశైలి, జంక్‌ఫుడ్స్ తదితర కారణాల వల్ల అనేక మంది ఈ ఉదరకోశ-జీర్ణకోశ వ్యాధులకు గురికావడం జరుగుతుందన్నారు. ఇందుకు ప్రధానంగా సరైన ముందస్తు పరీక్షలు చేయించుకోకపోవడం ఒక ప్రధాన కారణం. ఇందుకు నారాయణ హాస్పిటల్ యాజమాన్యం రూ॥3000/- విలువ కలిగిన వైద్య పరీక్షలు పూర్తిగా ఉచితంగా అందిస్తుంది. అలాగే CT స్కాన్ (అబ్డామిన్) 50% రాయితీతో ఇవ్వడం జరుగుతుంది. శస్త్రచికిత్సలు ఏవైనా అవసరమైనచో డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం క్రింద పూర్తిగా ఉచితంగా చేయబడును అని తెలియజేశారు.

నారాయణ హాస్పిటల్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డా॥ వి. ద్వారకానాథ్ రెడ్డి గారు మాట్లాడుతూ ఉదర సంబంధిత క్యాన్సరు, మలద్వార క్యాన్సరు, క్లోమగ్రంధి మరియు లివర్‌లో గడ్డలు, రక్తపు వాంతులు, మింగడంలో ఇబ్బంది, పసిరికలు కావెర్ల్ల తదితర సమస్యలతో బాధపడేవారికోసం ఈ ఉచిత వైద్య పరీక్షల ప్యాకేజిని నారాయణ హాస్పిటల్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజి విభాగంలో ఈ నెల 25వ తేది నుంచి అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. గత సంవత్సర కాలంగా ఈ ఉదరకోశ వ్యాధుల బారినపడి ఎక్కువ మంది హాస్పిటల్‌కు రావడం జరిగింది. గత కొంత కాలంగా పెరిగిన శస్త్రచికిత్సలే ఇందుకు నిదర్శనం. ముందస్తుగా పరీక్షలు చేయించుకున్న యెడల సాధారణ చికిత్సలతో వ్యాధిని నయం చేసుకోవచ్చున్నారు. అంతే కాకుండా కొంత వ్యాధి తీవ్రత పెరిగినా శస్త్రచికిత్స ద్వారా కూడా నయం చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. అందుకే వ్యాధులు తీవ్రత ప్రాణాంతకం కాకముందే నారాయణ హాస్పిటల్ అందిస్తున్న ముందస్తు పరీక్షల ప్యాకేజిని ప్రజలు సద్వినియోగ పరచుకోగలరని ఆశిస్తున్నామన్నారు.

నారాయణ హాస్పిటల్ AGM భాస్కర్ రెడ్డి గారు మాట్లాడుతూ నారాయణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లోని సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజి విభాగం నందు ఈ నెల 25వ తేది నుండి సెప్టెంబర్ 30వ తేది వరకు, ఉదయం 9.00 గం॥ల నుండి సాయంత్రం 4.00 గం॥ల వరకు ఈ ప్రత్యేక ప్యాకేజి అందుబాటులో ఉంటుందన్నారు. ఇందుకోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను, అపాయింట్‌మెంట్ మరియు సలహా సంప్రదింపుల కొరకు 9640100555/7331170063 ఫోన్ నంబర్లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.

## ఇన్సులినా.... అమ్మో...

ఇన్సులిన్ ఇంజక్షన్ అవసరం అని డాక్టర్ చెప్పినపుడు చాలామంది ముందుగా 'వద్దండీ' అనేస్తుంటారు. ఇన్సులిన్ ఒకసారి మొదలుపెడితే జీవితాంతం వాడాలట కదా. బాగా జబ్బు ముదిరిన వారికే ఇన్సులిన్ ఇస్తారటగా. అంటే నా పని అయిపోయినట్లేనా ? అని భయపడిపోతుంటారు. ఇలాంటి అపోహలు భ్రమలు పెట్టుకోవద్దు. కొన్నిసార్లు క్లోమగ్రంథికి విశ్రాంతి ఇవ్వటానికి, మాత్రలతో గ్లూకోజు నియంత్రణలో రానివారికి, గర్భిణిలకు, అలాగే మధుమేహ దుష్ప్రభావాలు గలవారికి ఇన్సులిన్ వాడుకోవాల్సిన అవసరముంటుంది. ఇన్సులిన్ వాడిన తరువాత మాత్రలు పనిచేయవని అనుకోవటం నిజం కాదు. అవసరానికి ఇన్సులిన్ వాడుకున్నాక గ్లూకోజును అదుపులోకి తెచ్చే మాత్రలు నిరభ్యంతరంగా వేసుకోవచ్చు.

## పరీక్షల్లో తప్పులు

చాలామంది ఉదయం లేవగానే తొలిసారి వచ్చిన మూత్రాన్ని పరీక్షకు ఇస్తుంటారు. నిజానికి ఒకసారి మూత్రం పోశాక... అరగంట తరువాత వచ్చే మూత్రాన్ని పట్టాలి. లేదంటే టిఫిన్ గానీ భోజనం గానీ చేసిన తర్వాత వచ్చే మూత్రాన్ని గ్లూకోజు పరీక్షకు ఇవ్వాలి. అయితే మూత్రంలో గ్లూకోజు ఉన్నంత మాత్రాన అది మధుమేహం కాదు. రక్తపరీక్షతోనే సమస్య కచ్చితంగా తెలుస్తుంది. ఇది చాలా ముఖ్యం. కొన్నిసార్లు గర్భిణిలకు, పాలిచ్చే తల్లులకు, అలాగే విటమిన్-సి,



యాంటీబయోటిక్ మందులు, టెట్రాసైక్లిన్ వంటివి తీసుకునేవారికి మూత్రపరీక్షల్లో గ్లూకోజులాగా కనబడొచ్చు. రీనల్ గ్లైకోసూరియా సమస్యతో బాధపడేవారికి గ్లూకోజు నార్మల్ లేదా తక్కువగా ఉన్నా కూడా మూత్రంలో గ్లూకోజు ఉండొచ్చు. ఇలాంటి వారికి మధుమేహ చికిత్స చేస్తే గ్లూకోజు బాగా పడిపోతుంది.

పరగడుపున (రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ఏమీ తినకుండా) చేసే రక్తపరీక్షను ఉదయం 6 గంటల నుంచి 8 గంటల లోపే చేయించుకోవాలి. కానీ కొందరు ఉదయం 10 గంటలకు వచ్చి 'పచ్చి మంచినీళ్ళు కూడా తాగలేదు పరీక్ష చేయండి' అని అంటుంటారు. ఇందులో గ్లూకోజు మోతాదులు కచ్చితంగా తెలియవు. ఈ సమయానికి ఒంట్లో హార్మోన్లు విడుదలై గ్లూకోజు మోతాదులను

# షుగర్ వ్యాధిపై తెలిసీ తొందరపాటు తగదు...



డా॥ టి. సునంద
ప్రొఫెసర్
ఎండోక్రైనాలజి విభాగం

మధుమేహం విషయంలో తెలిసీ ఈ పొరపాట్లు ఎందుకు ?

తెలియక చేస్తే పొరపాటు. మరి తెలిసి చేస్తే ? మధుమేహం విషయంలో ఎంతో మంది చేస్తున్నదిదే! ప్రస్తుతం మధుమేహం గురించి మనకు అంతో, ఇంతో బాగానే తెలుసు. ఇది ఒకసారి వచ్చిందంటే పూర్తిగా నయమయ్యే సమస్య కాదనే సంగతి తెలుసు. మందులతో, జీవనశైలి మార్పులతో దీన్ని నియంత్రణలో ఉంచుకోవటం తప్పించి మరో మార్గం లేదని తెలుసు. దీర్ఘకాలంగా రక్తంలో గ్లూకోజు నియంత్రణలో లేకపోతే చూపు పోవటం, నాడులు దెబ్బతినడం, పాదాల మీద పుండ్లు పడటం వంటి దుష్ప్రభావాలకు దారితీస్తుందని తెలుసు

వీటి మూలంగా ఎంతో ఖర్చు భరించాల్సి వస్తుందని, ఎన్నెన్నో ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలుసు. కొన్నిసార్లు ప్రాణాపాయం సంభవించొచ్చనీ తెలుసు. అయినా కూడా ఎంతోమంది ఎన్నెన్నో పొరపాట్లు చేస్తుండటం గమనార్హం. మందులు వేసుకోవడం దగ్గర్నుంచి, పరీక్షల వరకూ ఎన్నో తప్పులు దొర్లుతుండటం చూస్తూనే ఉన్నాం. ఎందుకిలా ? తెలిసి తెలిసీ పొరపాట్లు ఎందుకు చేస్తున్నాం ? మనమంతా తక్షణం వేసుకోవాల్సిన ప్రశ్న ఇది.



సరిచేస్తాయి. అలాగే తిన్నాక చేసే పరీక్షను భోజనం చేసిన 2 గంటల తర్వాతే చేయాలి.

3 నెలల కాలంలో రక్తంలో గ్లూకోజు మోతాదుల సగటును తెలిపే హెచ్‌బీఏ1సీ పరీక్షను ఎప్పుడైనా చేయించుకోవచ్చు. ఇది 6.5% దాటితే మధుమేహం ఉందనే అర్థం. చికిత్స తీసుకుంటున్నప్పుడు 7% లోపు ఉండేలా చూసుకోవటం ముఖ్యం.

రక్తంలో గ్లూకోజు పరగడుపున 110ఎంజీ ఉన్నట్టయితే మధుమేహం ఉండేవోనని అనుమానించాల్సి ఉంటుంది. తిన్న తర్వాత అయితే 140ఎంజీ లోపే ఉండాలి. 200ఎంజీ దాటితే మధుమేహం ఉందనే అర్థం. ఇక రోజులో ఎప్పుడైనా చేసే పరీక్షలో (ఆర్‌బీఎస్) గ్లూకోజు 200ఎంజీ దాటితే మధుమేహం ఉన్నట్టు. అయితే 160, 170ఎంజీ ఉన్నంత మాత్రాన సమస్య లేదని కాదు. దీన్ని నిర్ధారించటానికి మరిన్ని పరీక్షలు చేయాల్సి ఉంటుంది.

## ఒక్క మాత్రలతోనే కాదు

మధుమేహంతో బాధపడే వారిలో చాలా మంది చేసే పొరపాటు మందులు వేసుకుంటే సరిపోతుందనుకోవటం. గ్లూకోజు అదుపులో ఉండాలంటే మందులతోపాటు ఆహార నియమాలు, వ్యాయామం చాలా ముఖ్యం. 'టీ కాఫీల్లో చక్కెర వేసుకోవటం లేదు. కొంచెమే తింటున్నాను. గ్లూకోజు కంట్రోల్‌లో లేదు' అని చాలామంది చెబుతుంటారు. కొంచెం తింటున్నారు సరే. మరి పాలలో చక్కెర లేదా? ఇవన్నీ ఆలోచించాల్సిన విషయాలే. ఇక వ్యాయామం అనగానే 'ఆఫీసు పని, ఇంట్లో పని, సమయం ఉండటం లేదు' అంటారు ఆరోగ్యం కోసం సమయం కేటాయించకపోతే ఎలా ? అసలు విషయం ఏమిటంటే బద్ధకం. చలికాలమైతే చలి... ఎండాకాలమైతే ఉక్కపోత, నీరసం... వానాకాలమైతే వర్షం. ఏదో ఒక పేరుతో నడక, వ్యాయామాలను పక్కనపెట్టేయడానికే ప్రయత్నిస్తుంటారు. దీంతో పూర్తిగా మందుల మీదే ఆధారపడాల్సి వస్తుంటుంది. ఇది మంచి పద్ధతి కానేకాదు.

## జనరిక్ మందుల పై అనుమానాలు

ప్రస్తుతం మందులు ఖరీదయ్యాయన్నది నిజమే. అందరూ కొనుక్కోలేని పరిస్థితి ఉందనేది నిజమే. దీన్ని దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం జనరిక్ మందులను అందుబాటులోకి తెచ్చింది. వీటి ధర తక్కువ కాబట్టి పనిచేయవనేది చాలామంది అనుమానం. అందుకని వాడరు. కంపెనీ మందులను కొనలేనివారు జనరిక్ మందులు వాడుకోవచ్చు.

## ఇష్టానుసారంగా మందులు

డాక్టర్ చెప్పటం వల్లనో, భయంతోనో మొదట్లో మందులు బాగానే వేసుకుంటారు. మధ్యలో ఒకసారో, రెండుసార్లో పరీక్షలు చేయించుకుంటారు గ్లూకోజు అదుపులో ఉందని తెలగానే తమకు తామే మాత్రలు తగ్గిస్తారు. ఆహార



నియమాలు పెద్దగా పట్టించుకోరు. డాక్టరు దగ్గరకు వచ్చినపుడు పరీక్ష చేస్తే గ్లూకోజు మోతాదులు పెరిగి ఉంటాయి. మందులు సరిగా వేసుకుంటున్నారా ? అని అడిగితే... మాత్రలతో నీరసం వచ్చింది, షుగర్ డౌన్ అయ్యింది. మాత్రలు తగ్గించాను అని చెబుతుంటారు. గ్లూకోజు తగ్గింది కదా అని ఆహారం మామూలుగానే తీసుకుంటున్నానని అంటుంటారు. ఇది పెద్ద పొరపాటు. మందులను డాక్టర్ చెప్పినట్టు క్రమం తప్పకుండా వేసుకోవాలి. ఇష్టం వచ్చినట్టు మార్చకూడదు. మందులు వేసుకోవటం వల్లనే గ్లూకోజు అదుపులోకి వచ్చిందనే సంగతిని గుర్తించాలి.

రక్తంలో గ్లూకోజు బాగా పడిపోవడం (హైపోగ్లైసీమియా) ప్రమాదకరమైంది. కాదనటానికి లేదు. దీని విషయంలో జాగ్రత్త తప్పనిసరి. కానీ కాస్త చెమటలు పట్టాయనో, నీరసంగా ఉందనో మాటిమాటికి మందుల మోతాదు తగ్గించడం, మానెయ్యటం తగదు. ప్రస్తుతం గ్లూకోమీటర్లు తక్కువ ధరలోనే అందుబాటులో ఉన్నాయి. వీటిలో ఐదారు సెకన్లలోనే గ్లూకోజు మోతాదులు తెలుస్తాయి. గ్లూకోజు బాగా తక్కువగా ఉంటే అప్పటికి మాత్ర మానేసి.. కొద్దిగా పంచదార నోట్లో వేసుకుని.. తర్వాత డాక్టర్‌ని కలవాలి. అవసరమైతే డాక్టర్లు మందుల మోతాదులు సరిచేస్తారు.

## నాకెందుకు వస్తుంది ?

ఇది అతి పెద్ద పొరపాటు. 'మధుమేహం నాకెందుకు వస్తుంది? నేను చాలా ఆరోగ్యంగానే ఉన్నాను కదా. మూత్రం ఎక్కువగా ఏమీ రావటం లేదే. రాత్రిపూట పడుకున్న తర్వాత మూత్రం పోయటానికి లేవనే లేవనాయే. ఆకలి కూడా ఎక్కువగా వేయదాయే. నీరసమనేదే ఉండదు. మధుమేహం మా వంశంలో ఎవరికీ లేనే లేదు. మీకు తెలుసో లేదో నాకు దెబ్బ తగిలితే చిటికెలో తగ్గిపోతుంది. మందులు కూడా వేసుకోను' ఇలా మనదగ్గర ఎంతోమంది ఎవరికి వారు తమకు మధుమేహం వచ్చే అవకాశమే లేదని చెబుతుంటారు. నిజమే ఆకలి ఎక్కువగా వేయటం. నీరసం, మూత్రం ఎక్కువగా రావటం మధుమేహ లక్షణాలే కావొచ్చు. అయితే ఇవి లేనంతమాత్రాన మధుమేహం రానే రాదని, లేదని అనుకోవటం సరికాదు. టైప్-1 మధుమేహంలో (చిన్న వయస్సులో వచ్చేది) తప్ప టైప్-2 మధుమేహంలో ఇలాంటి లక్షణాలు ఉండవనే సంగతిని తెలుసుకోవాలి. మా వంశంలో ఎవరికీ మధుమేహం లేదని అనుకోవడం ఎంతమాత్రమూ తగదు. తాత, ముత్తాతలలో ఎవరికైనా మధుమేహం ఉంటే తెలిసే అవకాశం ఉండొచ్చు. కానీ అమ్మ తరపు బంధువుల్లో ఎవరికి మధుమేహం ఉందనేది తెలిసే అవకాశం తక్కువ. పైగా ఆరోజుల్లో ఇన్ని పరీక్షలు లేవు. ఇంత వైద్యము అందుబాటులో లేదు. కాబట్టి 40 ఏళ్ల వయసు వచ్చినవారంతా క్రమం తప్పకుండా మూత్ర, రక్త పరీక్షలు చేయించుకోవటం తప్పనిసరి. పిల్లలకు మధుమేహం (టైప్-1) ఉంటే లక్షణాలు కనబడుతుంటాయి కాబట్టి గుర్తించే అవకాశం ఎక్కువ. తల్లిదండ్రులిద్దరికీ మధుమేహం ఉన్నట్లయితే పిల్లలకు తరచుగా మూత్ర, రక్త పరీక్షలు చేయిస్తుండాలి.

## కొత్త మందుల మీద మోజు...

కొందరికి కొత్త మందులన్నా, ఖరీదైన మందులన్నా మోజు. 'డాక్టరు గారూ... ఖరీదైన మందులు రాయండి, ఫర్వాలేదు వేసుకుంటాం' అని అంటుంటారు. ముందు ఆర్భాటంగానే మొదలెడతారు. కనబడినవారితో 'అబ్బా ఏం మందండీ చిటికెలో షుగర్ కంట్రోల్ అయ్యింది' అని చెబుతుంటారు. కానీ ఆ తర్వాత కొనటం మానేస్తారు. ఇవి పాత మందులని ఇష్టంలేక వాడరు. ధరను బట్టి కాదు. అవసరాన్ని బట్టి, పనితీరును బట్టి డాక్టర్లు మందులను ఎంపిక చేస్తారని తెలుసుకోవాలి. పక్కింటివారు వాడుతున్నారనో, తెలిసినవారు చెప్పారనో మందులను కొని వాడుకోవటం ఏమాత్రం మంచిది కాదు.

# స్థూలకాయం నిజంగానే భారం



**అందరి దృష్టీ ఇప్పుడు బరువు, ఆకారాల మీదే. ప్రపంచంలో ఎక్కడైనా వీటి విషయంలో తృప్తిపడని వారే ఎక్కువ. సన్నగా ఉండే వారికి బరువు పెరగాలనే కోరిక. లావుగా ఉండేవారికి తగ్గాలనే ఆశ. అధిక బరువు శరీరాకృతినే కాదు, ఆరోగ్యాన్నీ దెబ్బతీస్తుంది. మరి దీన్ని అదుపులో ఉంచుకోవటమెలా ?**



డా॥ వి. మహేష్
అసోసియేట్ ప్రొఫెసర్
జనరల్‌మెడిసిన్ విభాగం

ఏ ఒక్కరూ ఒకేలా ఉండరు. కొందరు సన్నగా ఉంటే, కొందరు లావుగా ఉంటారు. ఇది శరీర స్వభావాల మీద ఆధారపడి ఉంటుంది. బరువు, ఆకారాలను బట్టి మనుషులను స్థూలంగా 3 రకాలుగా వర్గీకరించుకోవచ్చు. పొడవుగా, సన్నగా ఉండేవారు (ఎక్టోమార్ఫ్)... బలంగా, దృఢంగా ఉండేవారు (మీసోమార్ఫ్)... అధిక బరువు గల వారు (ఎండోమార్ఫ్). సన్నగా ఉండేవారిలో జీవక్రియల వేగం ఎక్కువ. వీరిలో కండర మోతాదు తోపాటు కొవ్వు కూడా తక్కువగానే ఉంటుంది. కేలరీలు ఎక్కువగా ఉండే ఆహారం తిన్నా బరువు అంతగా పెరగరు. దృఢంగా ఉండేవారిలో కండరాల మోతాదు ఎక్కువ. వీరు త్వరగా బరువు పెరుగుతారు గానీ కాస్త ప్రయత్నిస్తే తేలికగానే అదుపులో ఉంచుకోవచ్చు. ఇక అధిక బరువు గల వారిలో కేలరీలు అంతగా ఖర్చు కావు. జీవక్రియల వేగమూ నెమ్మదిస్తుంది. ఏం తినాలన్నా భయమే. జీవితాంతం బరువు పెరగకుండా చూసుకోవటానికి ప్రయత్నించాల్సి ఉంటుంది.

### బొజ్జ వద్ద కొవ్వు

సాధారణంగా ఆడవాళ్ల కన్నా మగవాళ్లు కాస్త సన్నగా ఉంటారు. ఆడవారిలో వయసు పెరుగుతున్న కొద్దీ, నెలసరి నిలిచిపోయే సమయానికి పొట్ట వద్ద కొవ్వు పేరుకుపోతుంటుంది. దీనికి కొంత వరకు హార్మోన్లలో తలెత్తే మార్పులను కారణంగా చెప్పకోవచ్చు. బొజ్జ మూలంగా శరీర ఆకారం యాపిల్ మాదిరిగా కనిపిస్తుంది. వయసు, జీవక్రియల వేగం నెమ్మదించటం, వ్యాయామం చేయకపోవటం, అనారోగ్యకరమైన ఆహారం తినటం. ఒత్తిడి, నిద్రలేమి వంటివన్నీ క్రమంగా ఇలాంటి స్థితికి తీసుకొస్తాయి. ఆడవారైనా, మగవారైనా... ఇలాంటి వారిలో కడుపులోని అవయవాల చుట్టూ కొవ్వు పేరుకుపోతుంటుంది. ఇది చాలా ప్రమాదకరమైన కొవ్వు. అధిక రక్తపోటు, గుండె జబ్బుల వంటి వాటికి దారితీస్తుంది.

### ఊబకాయ కొలమానాలు

అధిక బరువు, ఊబకాయాన్ని గుర్తించటానికి కొన్ని కొలమానాలు ఉపయోగపడతాయి. వీటిల్లో నడుము-తుంటి నిష్పత్తి (డబ్ల్యూహెచ్‌ఆర్) ఒకటి. దీన్ని



ఆరోగ్యానికి సూచికగా భావిస్తారు. తుంటి చుట్టుకొలతను నడుము చుట్టు కొలతతో భాగిస్తే వీటి నిష్పత్తి తెలుస్తుంది. మహిళల్లో ఇది 0.85, అంతకన్నా తక్కువగా... పురుషుల్లో 0.9 కన్నా తక్కువగా ఉండాలి. మరో కొలమానం శరీర ఎత్తు, బరువుల నిష్పత్తి (బీఎంఐ). ఎత్తును ఎత్తుతో గుణించి (మీటర్లలో)... బరువుతో (కేజీల్లో) భాగించి దీన్ని లెక్కిస్తారు. ఇది 30 కన్నా పెరిగితే, ఊబకాయం ఉన్నట్టే. సాధారణంగా యాపిల్ ఆకారం శరీరంగల వారిలో బీఎంఐ 30 కన్నా ఎక్కువగా ఉండడం చూస్తుంటాం.

### సమస్యలు రకరకాలు

ఊబకాయంతో మధుమేహం, అధిక రక్తపోటు, గుండె జబ్బు వంటివే కాదు... ఇతరత్రా సమస్యలు పొంచి ఉంటాయి. నడుము-తుంటి నిష్పత్తి 0.8 కన్నా ఎక్కువగా ఉన్న మహిళల్లో సంతాన సామర్థ్యము తగ్గుతుంది. చాలామందికి చికిత్సలు తీసుకుంటే తప్ప సంతానం కలగకపోవటం గమనార్హం. ఇక పురుషుల విషయానికి వస్తే నడుము తుంటి నిష్పత్తి 0.9 కన్నా తక్కువగా ఉన్న వారికి సంతానం కలిగే అవకాశం ఎక్కువ. వీరికి వృషణాల క్యాన్సర్, ప్రొస్టేట్ క్యాన్సర్ వచ్చే అవకాశము తక్కువే. ఈ నిష్పత్తి ఎక్కువగా ఉన్న వృద్ధులకు మరణించే ముప్పు మూడు రెట్లు ఎక్కువగా ఉంటున్నట్టూ కొన్ని అధ్యయనాలు నొక్కి చెబుతున్నాయి.

### మారే మార్గముంది

నడుము-తుంటి నిష్పత్తి, బీఎంఐ ఎక్కువగా ఉన్నా కొన్ని జాగ్రత్తలతో తగ్గించుకునే అవకాశం లేకపోలేదు.

రోజూ నడక, పరుగు, సైకిల్ తొక్కడం, ఈత వంటి ఏరోబిక్... అంటే గుండె, శ్వాస వేగాలను పెంచే వ్యాయామాలు చేయటం మంచిది. వీటిని ఎంతసేపు చేయాలన్నది ఆయా వ్యక్తుల బరువును బట్టి నిర్ణయించుకోవాల్సి ఉంటుంది. రోజుకు అరగంట సేపైనా చేయటం మంచిది.

కండర మోతాదు పెరిగితే కొవ్వు తగ్గుతుంది. అందువల్ల కండరాలను పెంచే వ్యాయామాలు చేయాలి. వారానికి మూడు నాలుగు రోజులపాటు సుమారు 20 నిమిషాల సేపు డంబెల్స్ ఎత్తటం, దించటం మేలు చేస్తుంది. చాలా మందికి 2.5 కిలోల బరువు గల డంబెల్స్ సరిపోతాయి. వీటిని ఎత్తటం, దించటం క్రమంగా పెంచుకుంటూ రావాలి. మధ్యలో మానెయ్యొద్దు.

ఆహారం విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. తాజా పండ్లు, కూరగాయాలు ఎక్కువగా తినాలి. పిండి పదార్థాలు మరీ ఎక్కువగా తినకుండా చూసుకోవాలి.

రోజూ 12 గంటల సేపు ఉపవాసం చేయటమూ మేలే. ఇది కష్టంగా అనిపించినా రాత్రి భోజనాన్ని పడుకోవటానికి గంట ముందే ముగిస్తే తేలికగానే పాటించొచ్చు. ఉదాహరణకు రాత్రి భోజనాన్ని 8 గంటలకు చేస్తే తెల్లారి 8 గంటల తర్వాతే అల్పాహారం తినాలి. దీంతో 12 గంటల ఉపవాసం చేసినట్టవుతుంది. మధుమేహం గలవారు దీన్ని డాక్టర్ సలహా మేరకే పాటించాలి. అలాగే వేగంగా బరువు తగ్గాలని కోరుకోవడంలో తప్పులేదు. అయితే ఎటువంటి విధానాన్నైనా (ఆహార పద్దతులు, వ్యాయామం) డాక్టరు సలహా తీసుకొని ఆ పద్దతులు పాటించడం ఆరోగ్యానికి శ్రేయస్కరం.

## స్పందన



నా పేరు ఎన్. వన్యా (31), నా భర్తపేరు నాగదుర్గారావు, మాది చీరాల. నారాయణ మాతృసేవా పథకం గురించి మాకు తెలిసిన వాళ్లు చెప్పడంతో నేను కాన్పు చేయించుకునేందుకు నారాయణ హాస్పిటల్‌కు వచ్చాను. డా॥ సీతాలక్ష్మీ గారు నాకు డెలివరీ చేశారు. నార్మల్ డెలివరీ చెయ్యాలని చాలా వరకు ప్రయత్నించి కుదరకపోవడంతో సిజేరియన్ ద్వారా నాకు కాన్పుచేశారు. ఒక్క రూపాయి కూడా మాకు ఖర్చులేకుండా కాన్పు చేశారు. ఉచితంగా అంటున్నారు బాగా చూస్తారో లేదో అని నాకు అనుమానం ఉండేది. కానీ ఇక్కడకి వచ్చి చేరిన తరువాత నేను చాలా సంతోషంగా ఉన్నాను. ఎందుకంటే ఇక్కడ చాలా బాగా చూసుకున్నారు. డాక్టర్లు గానీ, నర్సులు గానీ, నన్ను చాలా బాగ చూసుకున్నారు. భోజనం కూడా చాలా బాగుంది. ఉచితంగా చాలా చోట్ల కాన్పులు చేస్తున్నారు కానీ ఉచితంగా చేసేవి ఇంత గొప్పగా చేయడం నారాయణ హాస్పిటల్‌లోనే చూశాను. ఈ పథకాన్ని ఇంత గొప్పగా అమలు చేస్తున్న నారాయణ హాస్పిటల్ సిబ్బందికి, యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

**– ఎన్. వన్యా, చీరాల, 9700528868**

నా పేరు వై. అనూష(22), మా ఆయన పేరు సుధీర్, ఆయన వ్యవసాయం చేస్తాడు. మాది కోవూరు. నేను నా రెండవ కాన్పు కోసం నారాయణ హాస్పిటల్‌కు వచ్చి నారాయణ మాతృసేవా పథకంలో చేరాను. మొదట కాన్పు కూడా నేను నారాయణ హాస్పిటల్‌లోనే చేయించుకున్నాను. మొదటి కాన్పు కోసం వచ్చినపుడు ఇక్కడి సేవలకు నేను, మా కుటుంబ సభ్యులం చాలా సంతృప్తి చేందాం. అందుకే నేను రెండవ కాన్పు కూడా నారాయణ హాస్పిటల్‌లోనే చేయించుకోవాలని ఇక్కడికి వచ్చాను. అప్పటి కంటే ఇప్పుడు సేవలు ఇంకా మెరుగ్గా ఉన్నాయి. డా॥ హారిక గారు నాకు సాధారణ కాన్పు చేశారు. నేను మీకు ధైర్యంగా చెప్పగలను నారాయణ హాస్పిటల్ లో కాన్పు చేయించుకోవడం తల్లి బిడ్డలకు ఎంతో క్షేమం అని.



**– వై. అనూష, కోవూరు, 93987118997**

నా పేరు సి.హెచ్ చంద్రకళ (28), నా భర్త పేరు ముత్యాలయ్య. మాది వెంకటగిరి. నేను నా రెండవ డెలివరీ కోసం నారాయణ హాస్పిటల్‌కు రావడం జరిగింది. నా మొదటి కాన్పు కూడా నారాయణ లోనే జరిగింది. మాకు తిరుపతి దగ్గర అయినప్పటికీ నేను అక్కడ ఉచితంగా చేసే హాస్పిటల్స్ ఉన్నప్పటికీ, నేను నా కాన్పుకోసం నారాయణ హాస్పిటల్‌నే ఎంచుకున్నాను. ఇక్కడి డాక్టర్లు ఎంతో శ్రద్ధతీసుకుంటారు, ప్రతి విషయాన్ని వివరంగా చెప్తారు. నర్సులు కూడా ఎంతో జాగ్రత్తగా చూసుకుంటారు. భోజనం కూడా చాలా బాగుంది. నాకు నార్మల్ డెలివరీ చేశారు. డా॥ సీతాలక్ష్మీ గారు నాకు సాధారణ కాన్పు చేశారు.



# నారాయణలో చర్మవ్యాధుల పై అవగాహన సదస్సు




నారాయణ మెడికల్ కళాశాలలో చర్మ వ్యాధుల విభాగం మరియు నెల్లూరులోని చర్మ వ్యాధుల సంఘం నిపుణుల ఆధ్వర్యంలో వివిధ చర్మ వ్యాధులకు సంబంధించి యంత్రపరికరాలతో నూతన చికిత్సా పద్ధతుల గురించి అవగాహన సదస్సు జరిగింది.

ఈ సదస్సులో నూతన పరికరాలతో పెద్దవి ఉండే పుట్టుమచ్చలు, పచ్చబొట్లు తొలగించుటకు, మొటిమల మచ్చలు, గుంటలకు లేజర్ చికిత్సలు మరియు వయస్సు మీరిన వారికి చర్మంలో వచ్చు ముడతలకు 'బొటాక్స్' ఇంజక్షన్ ద్వారా చికిత్స, ఇతర శస్త్రచికిత్సల గురించి మధురై నుండి డా॥ జాన్ రాకేష్, బెంగుళూరు నుండి డా॥ మధుర మరియు చెన్నై నుండి డా॥ చందన్ మొదలగు చర్మవ్యాధుల నిపుణులు ఈ సదస్సుకు హాజరైన సుమారు 300కు పైగా పాల్గొన వైద్యులకు అవగాహన కల్పించారు.

నారాయణ హాస్పిటల్ చర్మవ్యాధుల విభాగాధిపతి డా॥ ఎ. విజయమోహన్ రావు గారు మాట్లాడుతూ చర్మ వ్యాధులకు నూతన చికిత్సా విధానాలకు సంబంధించిన నూతన యంత్రపరికరాలు ముఖ్యంగా 'లేజర్', కెమికల్ పీల్స్ అతి తక్కువ ఖర్చుతో నారాయణ హాస్పిటల్‌లో నందు చికిత్సలు అందుబాటులో ఉన్నాయని, ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమాన్ని నారాయణ మెడికల్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డా॥ జ్యోతిగారు, హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ బి. హరిప్రసాద్ రెడ్డి గారు, చర్మవ్యాధుల నిపుణులు డా॥ ఎ. విజయమోహన్ రావు, డా॥ కాశయ్య, డా॥ శ్రీధర్ రెడ్డి, డా॥ భాస్కర్ రావు, డా॥ పెంచల రెడ్డి, డా॥ హర్షవర్ధన్ తదితరులు నిర్వహించారు.

## ప్రశ్న - సమాధానం

**ప్ర : నాకు 45 ఏళ్లు. ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాను తరచూ తల వెనకాల నొప్పి వస్తుంది. వెన్నెముకలో మొదటి వెన్నుపూస కదిలిందని డాక్టర్ నిర్ధారించారు. దీంతో చాలా ఒత్తిడికి గురవుతున్నాను. దీనికి పరిష్కారమేంటి? ఎవరిని సంప్రదించాలి?**



డా॥ జి. విద్యాసాగర్
ఎండోస్కోపిక్ న్యూరోసర్జన్
న్యూరోసర్జరీ విభాగం

జ : వెన్నెముకలో అన్నింటికన్నా పైన ఉండే వెన్నుపూసను అట్లాస్ (సీ1) అంటారు. ఇది పుర్రెను, రెండో వెన్నుపూసను కలుపుతుంది. తలను మోసేది, తల కదలటానికి తోడ్పడేది ఇదే. దెబ్బలు తగలటం, రుమటాయిడ్ ఆర్థ్రయిటిస్ వంటి కారణాల మూలంగా కొన్నిసార్లు ఈ వెన్నుపూస ఉన్నచోట నుంచి జారిపోవచ్చు. అప్పుడు అక్కడి నాడి నొక్కుకుపోవచ్చు. అనుసంధాన కీలూ దెబ్బతినొచ్చు. తల వెనకాల (ఆక్సిపటల్), మెడ వెనకాల నొప్పి రావటానికి ఇదొక కారణం. కొందరికి తలకు ఒకవైపున నొప్పి కూడా రావొచ్చు. తలలో ఏదో పొడుస్తున్నట్టు, బాదుతున్నట్టుగా నొప్పి పుడుతుంది. మీరు



డాక్టరు దగ్గరకు వెళితే జబ్బుని గుర్తించారని తెలిపారు. అయితే దీన్ని కచ్చితంగా గుర్తించటం అవసరం. స్పెషల్ సీక్వెన్స్ ఎక్స్‌రే, ఎమ్మారై, సీటీ సర్వైకల్ స్పైన్ పరీక్షలతో నిశితంగా పరిశీలించి నిర్ధారించాల్సి ఉంటుంది. తలను పైకెత్తినపుడు, కిందకి దించినప్పుడు పూస ఎలా ఉంటోంది, ఎటువైపునకు జరుగుతుందనేది వీటిల్లో తెలుస్తుంది. ఒకవేళ అట్లాస్ పూస నిజంగానే స్థానభ్రంశం చెందినట్టు తేలితే సర్జరీతో సరిచేయాల్సి ఉంటుంది. మీరు న్యూరోసర్జన్‌ను సంప్రదించండి. అవసరమైన పరీక్షలు చేసి తగు చికిత్సను సూచిస్తారు.

**ప్ర : నాకు 68 ఏళ్లు,. అర్ధరాత్రి వరకు నిద్రపట్టదు. మెలకువగా ఉన్నప్పుడు ప్రతి నిమిషానికి ఆవలింతలు వస్తుంటాయి. దీనికి కారణమేంటి? పరిష్కారమేంటి ?**



డా॥ సి. రాహుల్
అసిస్టెంట్ ప్రొఫెసర్
జనరల్‌మెడిసిన్ విభాగం

జ : వృద్ధాప్యంలో అతి పెద్ద సమస్య ఒంటరితనం. ఇది అనవసర ఆలోచనలకు తావిస్తుంది. జీవితంలో అది చేయలేకపోయాం, ఇది చేయలేకపోయాం, అలా చేసి ఉండకపోతే బాగుండేదేమో... అనే ఆలోచనలు ఉక్కిరిబిక్కిరి చేస్తుంటాయి. ఉద్యోగాలు, వ్యాపారాల నిమిత్తం పిల్లలు ఎక్కడో దూరంగా ఉన్నట్టయితే వారి మీద బెంగపడుతుంటారు కూడా. వీటి మూలంగా నిద్రపట్టకపోవచ్చు. బి-విటమిన్లు లోపిస్తే కాళ్లు, చేతులు లాగుతాయి. ఐరన్ తగ్గితే రక్తహీనత తలెత్తుతుంది. వీటితోనూ నిద్ర రాకపోవచ్చు. కాబట్టి అవసరమైతే విటమిన్ల మాత్రలు వేసుకోవాలి. రాత్రిపూట పిక్కలు పట్టేస్తున్నట్టయితే కాల్షియం మాత్రలూ అవసరమవుతాయి. మీకు మధుమేహం, రక్తపోటు, ప్రొస్టేట్ ఉబ్బు వంటి సమస్యలేమైనా ఉన్నాయా? వీటికేమైనా మందులు వాడుతున్నారా? అనేది ముఖ్యమే. ఎందుకంటే మధుమేహం, ప్రొస్టేట్ గ్రంథి ఉబ్బులో తరచూ మూత్రం వస్తుంటుంది. ఇది నిద్రకు భంగం కలిగించొచ్చు. కొన్నిసార్లు మందుల మోతాదులను తగ్గించడం లేదా మందులను మార్చడం ద్వారా ఫలితం ఉండొచ్చు. మీరు రోజంతా ఏమేం పనులు చేస్తున్నారన్నది గమనించుకోవాల్సి ఉంటుంది. సాధారణంగా ఒక వయసు వచ్చాక చేయటానికి పెద్దగా పనులేమీ ఉండవు. దీంతో పొద్దున్నో.. మధ్యాహ్నమో కాస్త నడుం వాలుస్తుంటారు. మధ్యాహ్నం నిద్రపోతే రాత్రిపూట సరిగా నిద్ర రాదు. ఇలాంటి కారణాలేవైనా గమనిస్తే సరిచేసుకోవాలి. వీలైతే రోజూ కాసేపు నడవడం మంచిది. దీంతో శరీరం, మనసు హుషారుగా ఉంటాయి. సాయంత్రం గోరువెచ్చటి నీటితో స్నానం చేయటం, పడక గదిలో వెలుగు మరీ ఎక్కువ లేకుండా చూసుకోవడం, శ్రావ్యమైన సంగీతం వినటం, కాసేపు పుస్తకం చదువుకోవటం, పడుకునే ముందు గ్లాసు పాలు తాగటం వంటివి ఆచరిస్తే నిద్ర బాగా పట్టటానికి అవకాశముంటుంది.

**ప్ర : మతిమరుపు ఎందుకొస్తోంది ?**



డా॥ ఎన్.ఎస్. సంపత్ కుమార్
ప్రొఫెసర్ & హెచ్ఓడి
న్యూరాలజి విభాగం

జ : ఎప్పుడో అప్పుడు ఏదో ఒకటి మరచిపోవటం, కాసేపయ్యాక అవి గుర్తుకురావటం మామూలే. వయసు మీద పడుతున్నకొద్దీ ఎంతో కొంత మతిమరుపూ వస్తుంటుంది. కొత్త విషయాలను నేర్చుకోవటానికి ఇబ్బంది పడొచ్చు. లేదా పాత విషయాలు



గుర్తు రావటానికి కాస్త ఎక్కువ సమయం పట్టొచ్చు. అలాగని వృద్ధాప్యంలో మతిమరుపు వస్తుందని కాదు. దీనికి రకరకాల అంశాలు దోహదం చేయొచ్చు.

**నిద్రలేమి :** జ్ఞాపకశక్తికి నిద్ర చాలా కీలకం. దీర్ఘకాలం గుర్తుంచుకోవటానిక తోడ్పడే మెదడు కణాల మధ్య అనుసంధానాలు నిద్రపోతున్నపుడే బలోపేతమవుతాయి. అందుకేనేమో నిద్రసరిగా పట్టనపుడు ఆయా విషయాలు చప్పున గుర్తుకురావు. నిద్రలేమితో మనసు కుదురుగా ఉండదు కూడా. దీంతో జ్ఞాపకాలు ఏర్పడటం కష్టమౌతుంది. కాబట్టి రాత్రిపూట కంటినిండా నిద్రపట్టేలా చూసుకోవాలి. ఇందుకు రోజూ వ్యాయామం చేయడం, వేళకు పడుకోవడం, మద్యం కాఫీ తగకపోవడం వంటివి మేలుచేస్తాయి.

**మధుమేహం :** మధుమేహంతో బాధపడేవారికి డిమెన్షియా వంటి మతిమరుపు సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువ. రక్తంలో గ్లూకోజు నిరంతరం ఎక్కువగా ఉండడం వలన మెదడులోని సూక్ష్మరక్తనాళాలు దెబ్బతినటం దీనికి కారణం కావొచ్చు.

**జన్యువులు :** జ్ఞాపకశక్తి తగ్గటం, డిమెన్షియా రావటంలో తల్లిదండ్రుల నుంచి సంక్రమించే జన్యువులూ పాలు పంచుకుంటాయి. అయితే ఇదంత తేలికైన విషయం కాదు. కొన్ని రకాల డిమెన్షియాలో జన్యువుల పాత్ర ఎక్కువగా ఉంటే, కొన్నింటిలో తక్కువగా ఉంటుంది.

**వయసు :** వృద్ధాప్యం మీదపడుతున్న కొద్దీ మతిమరుపు ఎక్కువవుతూ రావొచ్చు. ఇది రోజూవారీ పనులను దెబ్బతీసేలా కూడా మారొచ్చు. డిమెన్షియా రకాల్లో ప్రధానమైన అల్జీమర్స్ జబ్బు బారినపడుతున్న వారిలో 65ఏళ్లు దాటిన వారే ఎక్కువ.

**పక్షవాతం :** మెదడులో కొంత భాగానికి రక్తసరఫరా ఆగిపోయినపుడు పక్షవాతం వస్తుంది. ఫలితంగా మెదడు కణజాలం దెబ్బతింటుంది. దీంతో ఆలోచించడం, మాట్లాడటం, గుర్తుపెట్టుకోవడం ఏకాగ్రత చూపటం కష్టమౌతుంది.

పొగతాగటం, తలకు దెబ్బలు, ఊబకాయం, వ్యాయామం లేకపోవడం వంటివి మతిమరుపుకు కారణాలుగా చెప్పవచ్చు.

# నారాయణలో ప్రొస్టేట్‌గ్రంథి మరియు కిడ్నీలో రాళ్లకు ఉచిత వైద్య సేవలు

నారాయణ యూరాలజి సూపర్ స్పెషాలిటీ విభాగంలో ప్రొస్టేట్‌గ్రంథి మరియు కిడ్నీలో రాళ్లకు ఉచిత వైద్యసేవలను సెప్టెంబర్ 30వ తేది వరకు అందిస్తున్నట్లు హాస్పిటల్ మెడికల్ సూపరిటెండెంట్ డా॥ బి. హరిప్రసాద్ రెడ్డి గారు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డా॥ బి. హరిప్రసాద్ రెడ్డి గారు మాట్లాడుతూ నారాయణ హాస్పిటల్‌లో యూరాలజి సూపర్ స్పెషాలిటీ విభాగానికి ఒక ప్రత్యేక గుర్తింపు కలదన్నారు. దక్షిణ భారతదేశంలో మొట్టమొదటి చిన్నపిల్లల యూరాలజి విభాగాన్ని పూర్తిస్థాయిలో ప్రారంభించిన ఘనత నారాయణ యూరాలజి విభాగానికే దక్కుతుంది. గత ఒకటిన్నర దశాబ్దకాలంగా ల్యాపరోస్కోపిక్ చికిత్సలతోపాటు అత్యంత అధునాతన లేజర్ వంటి పరికరాలు కలిగి, కేవలం మెట్రోపాలిటన్ నగరాలలో మాత్రమే అందుబాటులో ఉండే అత్యున్నత స్థాయి శస్త్రచికిత్సా విధానాన్ని కలిగి ఉండడం నారాయణ హాస్పిటల్ యూరాలజి విభాగం ప్రత్యేకత. కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలలో గానీ, చిన్నపిల్లల మూత్ర సంబంధిత చికిత్సలలో గానీ, మూత్రాశయ వ్యాధులకు సంబంధించిన చికిత్సలలో గానీ నారాయణ హాస్పిటల్ యూరాలజి విభాగానికి ఘన కీర్తి ఉంది.

ప్రొస్టేట్ గ్రంథి మరియు కిడ్నీలో రాళ్ల వ్యాధులను ప్రాథమిక దశలోనే అరికడితే ప్రమాద స్థాయిని నివారించవచ్చుననే నారాయణ




హాస్పిటల్ యూరాలజి విభాగం యొక్క అభ్యర్ధన మేరకు నారాయణ హాస్పిటల్ యాజమాన్యం స్పందించి, సుమారు రూ॥2000/-కు పైగా ఖర్చు అయ్యే ఈ ప్రత్యేక హెల్త్ ప్యాకేజిని ఉచితంగా అందిస్తున్నామని తెలియజేస్తున్నాను.

నారాయణ హాస్పిటల్ యూరాలజిస్ట్‌లు డా॥ శ్రీధర్ మరియు డా॥ లక్ష్మీరమేష్ గార్లు మాట్లాడుతూ జీవనశైలిలో మార్పులు, ఆహారపు అలవాట్లు తదితర కారణాలతో వయస్సుతో నిమిత్తం లేకుండా కిడ్నీలో రాళ్లు, మూత్రనాళంలో రాళ్లు, బ్లాడర్‌లో రాళ్లు, మూత్రంలో మంట, తెలియకుండా మూత్రం కారిపోవడం వంటి వ్యాధులు ఇటీవలి కాలంలో ఎక్కువ కావడం కారణంగా నారాయణ హాస్పిటల్ యాజమాన్యాన్ని ఒక హెల్త్ ప్యాకేజిని ఉచితంగా అందించమని కోరగా అందుకు యాజమాన్యం మాకు సమ్మతిని తెలియజేయడం చాలా సంతోషం. ఇప్పుడు చెప్పిన వ్యాధులే కాకుండా మూత్రాశయ క్యాన్సర్, వాంతులతో కూడిన పక్కటెముకలలో నొప్పి, కాళ్లు, ముఖము వాపు వంటి వ్యాధులు గలవారు నారాయణ హాస్పిటల్ యూరాలజి విభాగాన్ని సంప్రదించి, వైద్య చికిత్సలు చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులు కాగలరని విజ్ఞప్తి చేస్తున్నాము.

నారాయణ హాస్పిటల్ AGM భాస్కర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈ యూరాలజి ఉచిత హెల్త్ ప్యాకేజి నందు యూరాలజిస్ట్ కన్సల్టేషన్ తోపాటు అల్ట్రాసౌండ్ స్కాన్(అబ్డామిన్), X-Ray(KUB), సీరమ్ క్రియాటినిన్, మూత్రధార పరీక్ష అయిన యూరోఫ్లోమెట్రి, Hb, Tc, Dc పరీక్షలు ఉచితంగా అందించడంతోపాటు అవసరమైన వారికి CT స్కాన్(అబ్డామిన్/KUB) పై 50% రాయితీ అందించబడును. ఇందుకోసం నారాయణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యూరాలజి విభాగంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అపాయింట్‌మెంట్ మరియు ఇతర వివరముల కొరకు 9640100555/ 7331170063 ఫోన్ నంబర్లను సంప్రదించవలెనని, ఈ అవకాశం సెప్టెంబర్ 6వ తేది వరకు మాత్రమేనని తెలిపారు.

NARAYANA
SPECIALITY HOSPITAL
CHINTHAREDDYPALEM, NELLORE

ప్రముఖ యూరాలజిస్ట్
డా॥ యం. లక్ష్మీ రమేష్ గారి
సేవలు ఇక నుండి 'నారాయణ' లో

LASER SURGERIES
ENDO UROLOGY
URO ONCOLOGY
LAP & RECONSTRUCTIVE UROLOGY
RENAL TRANSPLANTATION
FEMALE UROLOGY
ANDROLOGY



డా॥ యం. లక్ష్మీ రమేష్
MBBS, MS, M.Ch.(Osmania),
Ex.SR Osmania Medical College, Hyd.
Ex. Senior Resident, Surgical Oncology, MNJIO & RCC, Hyd.
కన్సల్టెంట్ యూరాలజిస్ట్

వివరములకు / అపాయింట్‌మెంట్ కొరకు
9640100555 / 7331170063


# వైద్య ఆచార్య



| | | |
|---|---|---|
| పేరు | : | డా॥ జి. వెంకట ప్రకాష్ |
| స్వస్థలం | : | తిరుపతి |
| ఎంబీబీఎస్ | : | ఎస్వీ మెడికల్ కాలేజి, తిరుపతి (1976–1981) |
| రెసిడెన్సీ | : | AIIMS, New Delhi (1983-85) |
| ఎమ్.ఎస్ | : | PGIMER, Chandigarh (1986-1988) |
| అర్హతలు | : | MS; FGIS; FICS; FMAS; FAIS; FIAGES; MSC (CRRA); (SMU) (Manipal), Fellow in GI Surgery Fellowship NIMS, Hyderabad (2000-2001) |
| అనుభవం | : | అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్‌గా మొత్తం 32 సంవత్సరములు |
| ప్రస్తుతం | : | నారాయణ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ లోని జనరల్ సర్జరీ విభాగంలో ప్రొఫెసర్. |
| ప్రత్యేకతలు | : | జనరల్, ల్యాప్రోస్కోపిక్ మరియు GI సర్జరీలు |
| ప్రచురణ | : | పలు జాతీయ, అంతర్జాతీయ వైద్య పత్రికల్లో 56కు పైగా ప్రచురణలు |

సభ్యత్వం : "National Board of Examination, General Surgery. Speciality Board Member", UPSC Board Pannel Member, EC member - APASI, Examiner"MBBS,MS,MCh (N/S) "NTRUHS,RGUHS,MGRUHS, MUHS, KUHS, SSUHS, AIIMS. Delhi, SRU Dehradun etc. ASI, International College of Surgeons, IASG, ISG, AMASI, IAGES, OFSI, RSSDI, HSI, ACRSI, IMA Life time member. TSI, "Formerly Convenor, Coordinator, Assessor for MCI, NMC". Formerly "Chairman BOS - NTRUHS "UG Final Part I I and PG board.


NAAC వారిచే ప్రతిష్టాత్మక గుర్తింపు పొందిన హాస్పిటల్

ప్రఖ్యాతి గాంచిన ఇన్సూరెన్స్ కంపెనీలచే క్యాష్‌లెస్ సదుపాయం

నారాయణ స్పెషాలిటీ హాస్పిటల్
చింతారెడ్డిపాలెం, నెల్లూరు.
Ph : 0861- 2317963, 64, 2324111



ఆధునిక పద్ధతిలో, అనుభవజ్ఞులైన వైద్యులు, వివిధ విభాగాలలో పలు సమస్యలకు అంకితభావంతో అందించే నర్సింగ్ సేవలు మరియు ఇతర పారామెడికల్ సిబ్బంది సేవలు... ఇవే వ్యాధిగ్రస్తుని సత్వరం కోలుకునేలా చేస్తున్నాయి... నారాయణ హాస్పిటల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయి...

హాస్పిటల్‌లోని విభాగాలు

సూపర్ స్పెషాలిటీలు
* గుండె సంబంధిత వ్యాధుల విభాగం
* గుండె శస్త్రచికిత్సల విభాగం
* మెదడు నరాల చికిత్సల విభాగం
* మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సల విభాగం
* కిడ్నీ వ్యాధుల విభాగం
* మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్సల విభాగం
* ఎండో క్రైనాలజి విభాగం
* ఉదరకోశ వ్యాధుల విభాగం
* ఉదరకోశ శస్త్రచికిత్సల విభాగం
* ప్లాస్టిక్ సర్జరి విభాగం
* నియోనెటాలజి విభాగం

స్పెషాలిటీలు
* జనరల్ మెడిసిన్ విభాగం
* జనరల్ సర్జరీ విభాగం
* కీళ్ళు, ఎముకల విభాగం
* యాక్సిడెంట్ & ఎమర్జెన్సీ కేసుల విభాగం
* కాన్పులు మరియు గర్భకోశవ్యాధుల విభాగం
* చిన్నపిల్లల వ్యాధుల విభాగం
* కంటి వ్యాధుల విభాగం
* శ్వాసకోశవ్యాధుల విభాగం
* చెవి, ముక్కు, గొంతు వ్యాధుల విభాగం
* చర్మవ్యాధుల విభాగం
* మానసిక వ్యాధుల విభాగం
* దంత వ్యాధుల విభాగం
* రేడియాలజి విభాగం
* అనస్థీషియా విభాగం

పడకలు : 1,668 ప్రత్యేక విభాగాలు : 25
ఇంటెన్సివ్‌కేర్ పడకలు : 200 ఆపరేషన్ థియేటర్లు : 25
బ్లడ్ బ్యాంకు (NABB గుర్తింపు పొందిన), 24 గంటల ఎమర్జెన్సీ, ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు